




# మనం
## మెదక్
సంగారెడ్డి సిద్దిపేట

శనివారం | 19 | ఆగస్టు | 2023 | పేజీలు : 9


# ఇండోర్ తరహాలో సిద్దిపేటను మార్చుదాం

-సంపూర్ణ స్వచ్ఛ సిద్దిపేటకు కేవలం కొద్ది దూరమే మిగులు

-సిద్దిపేట బల్దియాకు చెత్త బంగారంతో సమానం

-క్లీన్ అండ్ గ్రీన్ సిద్దిపేట మనందరి లక్ష్యం

-మున్సిపల్ ఛైర్‌పర్సన్ మంజుల రాజనర్సు

సిద్దిపేట, ఆగస్టు 18, మనం న్యూస్ ప్రతినిధిః స్వచ్ఛ సిద్దిపేట, ఆరోగ్య సిద్దిపేట, హరిత సిద్దిపేట నిర్మాణంలో భాగంగా మంత్రి హరీష్‌రావు ఆలోచనలు, సూచనల మేరకు సిద్దిపేటను శుద్ధ స్వచ్ఛ సిద్దిపేటగా మార్చేందుకు ప్రజలంతా సహకరించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. పట్టణంలో ఎక్కడా చెత్త జాడ కనిపించకుండా పట్టణాన్ని ఎక్కడ చూసినా పచ్చటి చెట్లతో, అందమైన పూల మొక్కలతో సుందరంగా ఇండోర్ పట్టణ తరహాలో సిద్దిపేటను నిర్మించుకుందామని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున నడుస్తూ చెత్త ఏరివేత కార్యక్రమాన్ని పట్టణంలోని 24వ వార్డులో మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు తమ ఇంటి వద్ద నుండి ప్రారంభించి వార్డులోని ప్రతి వీధిలోని ఇంటింటికి తిరుగుతూ ఆరుబయట ఉన్న చెత్తను ఏరి వేస్తూ ప్రజలకు చెత్త పట్ల అవగాహన కల్పించారు. ప్రజలు ఇంట్లో నుండి వెలువడే చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ మాట్లాడుతూ చెత్త అందరికి ఒక పనికిరాని వస్తువు అని, కానీ అది సిద్దిపేట మున్సిపాలిటీకి మాత్రం బంగారం వంటిదన్నారు. సిద్దిపేట పట్టణంలో నిత్యం వెలువడే చెత్త ద్వారా ఎన్నో క్వింటాళ్ల ఎరువును తయారు చేసి దాని ద్వారా మొక్కలను పెంచుకోవడంతోపాటు ఆ సేంద్రియ ఎరువును



అమ్ముకోవడం ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం సమకూరుతుందన్నారు. ఎవరు కూడా మురుగునీటి కాలువల్లో చెత్తను పడవేయవద్దని, పోగైన చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. మంత్రి హరీష్‌రావు కృషి సహకారంతో చెత్తను మిగతా 2లో..

## సంక్షేమ పథకాల అమలు
# వేగవంతం చేయాలి
### సీఎస్ శాంతి కుమారి




సిద్దిపేట, ఆగస్టు 18, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలును వేగవంతం చేయాలని సిఎస్ శాంతి కుమారి అన్నారు. శుక్రవారం రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా ఆసరా పింఛన్‌లు, గొర్రెల పంపిణీ, బిసి కులవృత్తుల వారికి అందించే లక్ష రూపాయల ఆర్థిక సాయం, గృహలక్ష్మి పథకం, జిఓ నెంబర్ 59 మిగతా 2లో..

## చెత్త సేకరణ సరే....
# డంప్ యార్డు ఏది?

-దుబ్బాక పట్టణ శివారులో పేరుకుపోతున్న చెత్తకుప్పలు

-చెత్తను కాల్చివేయడంతో ప్రజలకు తప్పని తిప్పలు

-సమస్యను త్వరగా పరిష్కరించాలని పట్టణ ప్రజల వినతి

దుబ్బాక టౌన్, ఆగస్టు 18, మనం న్యూస్ః స్వచ్ఛ దుబ్బాక పేరుతో మున్సిపల్ అధికారులు, నాయకులు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ అవన్నీ పట్టణం అంతర్గతంగా జరుగుతున్న తాత్కాలిక తతంగానే మిగిలిపోతున్నాయి. వివరాల్లోకి వెళ్తే దుబ్బాక నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారి ఏండ్లు గడుస్తున్నప్పటికీ, మున్సిపల్ పాలకవర్గం కొలువుదీరినప్పటికీ నేటికీ దుబ్బాక మున్సిపాలిటీ నుండి వెలువడే చెత్తను వేరు చేసేందుకు నేటికీ డంప్‌యార్డు నిర్మించకపోవడం శోచనీయం. చిన్న చిన్న గ్రామాల్లో సైతం వెలువడే చెత్తను గ్రామానికి దూరాన ప్రత్యేక డంప్‌యార్డులు ఏర్పాటు చేసి తడి, పొడి చెత్తను అక్కడే వేరు చేసి వాటి ద్వారా సేంద్రియ ఎరువును తయారు చేసే ప్రక్రియలు చేపడుతున్నారు. కానీ దుబ్బాక మున్సిపల్ అధికారులు మాత్రం ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల పట్టణ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో వెలువడే చెత్తను ఉదయం నుండే మున్సిపల్ వాహనాల్లో సేకరించినప్పటికీ వాటి నిర్వహణకు సరైన



డంప్‌యార్డు లేకపోవడంతో దుబ్బాక పట్టణ శివార్లలోని ఖాళీ ప్రదేశాల్లో ఆ చెత్తను డంప్ చేసి చేతులు దులుపుకుంటుంది మున్సిపల్ పాలకవర్గం. దుబ్బాక మున్సిపాలిటీలో నిత్యం వెలువడే చెత్త నిర్వహణకు మిగతా 2లో..

### ఇండోర్ తరహాలో

# సిద్దిపేటను మార్చుదాం



మొదటి పేజీ తరువాయి..

బంగారంలా కాపాడుకోవడం జరుగుతుందన్నారు. నిత్యం సేకరించిన చెత్త ద్వారా వర్మికంపోస్టు, సిఎన్‌జి గ్యాస్ వంటివి తయారు చేసి మున్సిపాలిటీకి ఆదాయాన్ని సమకూర్చడం జరుగుతుందన్నారు. సిద్దిపేట పట్టణంలోని 95 శాతం మంది ప్రజల్లో ఇప్పటికే చాలా మార్పు వచ్చిందని, తడి, పొడి, హానికర చెత్తగా నిత్యం వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించడం హర్షనీయమని, మిగతా 5 శాతం ప్రజలు కూడా మారి చెత్తను వేరు చేసి అందిస్తే పట్టణ క్లీన్ అండ్ గ్రీన్ సిద్దిపేటగా మారుతుందన్నారు. మహిళలు సానిటరీ ప్యాడ్‌లు వాడకుండా పర్యావరణానికి మేలు చేసే క్లాత్ ప్యాడ్‌లను, ఋతుస్రావ కప్పులు వినియోగించాలని సూచించారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మంత్రి హరీష్‌రావు ప్రత్యేక శ్రద్ధతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఋతుప్రేమ కార్యక్రమాన్ని సిద్దిపేటలో ప్రారంభించారని, ఇది నేడు కర్ణాటక రాష్ట్రంలో అమలు కావడం మంత్రి ఆలోచనకు నిదర్శనమని, సిద్దిపేట పట్టణ ప్రజల ఆచరణీయతకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం

**-మిద్దె తోటల పెంపకం ద్వారా మంచి ఆరోగ్యం**

**-మున్సిపల్ ఛైర్మన్ మంజుల**



సిద్దిపేట, ఆగస్టు 18, మనం న్యూస్ ప్రతినిధిః పట్టణ ప్రజలు స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తూ సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన ఉత్పత్తులను తినడం ద్వారా ఆరోగ్యమైన జీవితాన్ని గడపవచ్చని మున్సిపల్ ఛైర్మన్ మంజుల అన్నారు. సిద్దిపేట పట్టణ 24వ వార్డులో నడుస్తూ చెత్త ఏరివేద్దాం కార్యక్రమంలో భాగంగా చెత్తను ఏరుతూ ఇంటింటికి తిరిగి చెత్తపై అవగాహన కల్పించారు. చెత్తను సక్రమంగా వాడితే కంపోస్ట్ ఎరువును తయారు చేయవచ్చని, మిగిలిన చెత్త ద్వారా ఎన్నో రకాల ఉత్పత్తులను తయారు చేయవచ్చని తెలిపారు. అనంతరం వార్డు సభ్యులైన దొంతుల నర్సింహం మిద్దెపై సేంద్రియ పద్ధతిలో 400 రకాల చెట్లను పెంచడాన్ని ఆమె పరిశీలించారు. దొమ్మాట శ్రీనివాస్‌రెడ్డి ఇంటి ఆవరణలో ఖాళీ స్థలంలో మొక్కలు పెంచి ఇంటికి అందాన్ని తీసుకువచ్చిన శ్రీనివాస్‌రెడ్డిని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమకున్న పరిసరాలలో అనువైన మొక్కలను పెంచి హోం కంపోస్ట్ వాడడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



### చెత్త సేకరణ సరే....

# డంప్ యార్డు ఏది?

మొదటి పేజీ తరువాయి..

గతంలోనే డంప్‌యార్డు నిర్మాణం కోసం నిధులు మంజూరైనప్పటికీ అధికారులు నేటికీ డంప్‌యార్డు నిర్మాణానికి సరైన స్థలాన్ని గుర్తించి నిర్మించడంలో పూర్తిగా విఫలమయ్యారనే చెప్పవచ్చు.

**చెత్తతో ప్రజలకు తప్పని తిప్పలు**

దుబ్బాక పట్టణ వ్యాప్తంగా నిత్యం వెలువడుతున్న చెత్తను దుబ్బాక శివారులోని లచ్చపేట రోడ్డులో, హబ్సిపూర్ రోడ్డులోని ప్రభుత్వాసుపత్రి సమీపంలోని ఖాళీ ప్రదేశం, దుంపలపల్లి రోడ్డులోని టిటిడి కళ్యాణ మండపం వద్ద గల పాత బావి తోపాటు ఇతర చుట్టుపక్కల ప్రాంతాల్లో సేకరించిన చెత్తను మున్సిపల్ వాహనాలు అక్కడే డంప్ చేస్తున్నాయి. అనంతరం సేకరించిన చెత్తను తగులబెట్టడంతో అటు వైపుగా వెళ్లే ప్రజలు, ప్రయాణీకులు, ఆ ప్రాంత పరిసరాల్లోని చుట్టుపక్కల ఇళ్లలో నివసించే వారికి వ్యర్థాల నుండి వెలువడే వివిధ రకాల వాయువుల ద్వారా విపరీతమైన దుర్వాసనతోపాటు శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా దుబ్బాక నుండి సిద్దిపేట వెళ్లే రహదారిలో వంద పడకల ప్రభుత్వాసుపత్రికి సమీపంలోని ఖాళీ ప్రదేశంలో పారవేసిన చెత్తను మున్సిపల్ కార్మికులు అక్కడే తగలబెట్టడంతో సమీపంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. అంతేకాకుండా అటువైపుగా నిత్యం వేల మంది ప్రజలు, ప్రయాణీకులు ఆ రోడ్డు గుండా ప్రయాణం చేస్తుండడంతో వాటి ద్వారా వచ్చే దుర్వాసన, పొగకు ఊపిరి





ఆడకుండా ఉంటుందని, చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆసుపత్రిలో రోగులు ఉండడంతో వారిలో ఎవరికైనా ఈ వ్యర్థాల ద్వారా ఏదైనా విష వాయువు వెలువడి శ్వాసకోస సంబంధిత వ్యాధుల బారిన పడితే పాత రోగం పోయి కొత్త రోగం వచ్చే అవకాశం ఉందని, కావున మున్సిపల్ అధికారులు చెత్త సేకరణ ప్రక్రియతోపాటు చెత్త నిర్వహణ ప్రక్రియను సైతం సక్రమంగా చేయాలని ఆసుపత్రికి వచ్చే రోగులు, ప్రజలు కోరుతున్నారు.

**చెత్త నిర్వహణతోనూ ఆదాయ మార్గాలు**

మున్సిపల్ అధికారులు, నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని ముందుగా డంపింగ్ యార్డు నిర్మించినట్లయితే దుబ్బాక పట్టణ ప్రజలకు వ్యర్థాల నుండి వెలువడే దుర్వాసన నుండి విముక్తి పొందే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా డంపింగ్ యార్డు నిర్మాణం ద్వారా తడి, పొడి చెత్తను వేరు చేసి వాటి వ్యర్థాల ద్వారా సేంద్రియ ఎరువుల ప్రక్రియ ప్రారంభించినట్లయితే వాటి ద్వారా వచ్చే ఆదాయం దుబ్బాక మున్సిపాలిటీకి ఎంతో కొంత చేదోడువాదోడుగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కావున మున్సిపల్ అధికారులు చెత్తను పట్టణంలోని నాలుగు దిక్కులా వేసి తగలబెట్టకుండా ఒక్క చోటకు చేర్చి డంపింగ్ యార్డు నిర్మాణం చేసే వరకు ఏదైనా ప్రత్యామ్నాయ మార్గాన్ని అన్వేషించి ప్రజల కష్టాలు తీర్చాలని కోరుతున్నారు. అదేవిధంగా వీలైనంత త్వరగా డంపింగ్ యార్డు నిర్మించి ప్రజలకు హృద్రోగ సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### సంక్షేమ పథకాల అమలు

# వేగవంతం చేయాలి



మొదటి పేజీ తరువాయి..

పథకాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అమలయ్యేలా చూడాలని సూచించారు. నాలుగేళ్లు పూర్తి చేసుకున్న పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా నియామక ఉత్తర్వులను జాప్యం లేకుండా అందించాలని, కారుణ్య నియామకాల ప్రక్రియపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, న్యాయపరమైన చిక్కులు లేకుండా చూడాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ ముగింపు వేడుకలు ఈనెల 26వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు కోటి మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయించినందున ఎంపిక చేసిన ప్రాంతాల్లో గుంతలు, మొక్కలను సిద్ధం చేసి సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ప్రశాంత్ జీవన్ పాటిల్, అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్, డిఎఫ్ఓ శ్రీనివాస్, డిఈహెచ్ఓ శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ కోటను ఏలిన విప్లవ వీరుడు సర్దార్ పాపన్నగౌడ్



గజ్వేల్, ఆగస్టు 18, మనం న్యూస్ః గోల్కొండ కోటను ఏలినటువంటి గొప్ప రాజు విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం సబ్బు బిళ్ల మీద ఆయన చిత్రాన్ని చిత్రించారు. గజ్వేల్, జగదేవ్‌పూర్ మండల కేంద్రాల్లో గౌడ సంఘాలు ఆయన చిత్రపటానికి ఘన నివాలులు అర్పించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన నక్క రాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కిరణ్ గౌడ్, సుమన్, శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపకులు, రాష్ట్ర స్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 16వ శతాబ్ధంలో మొఘల్ సామ్రాజ్య మలిదశలో దండెత్తిన విప్లవ వీరుడు, గెరిల్లా సైన్యంతో మొఘల్ సామ్రాజ్యంపై దండెత్తి వరంగల్ కోటను, గోల్కొండ కోటను జయించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ తాలూకాలోని కిలాస్‌పూర్‌లో ఆయన జన్మించారని, తెలంగాణలో జమీందారులు, పెత్తందారులకు ఎదురు నిలిచి పోరాడారన్నారు. వరంగల్ కోటపై దాడిలో శత్రువులకు పట్టుబడ్డ పాపన్న తన చాకుతోనే పొడుచుకొని మరణించాడన్నారు.

# చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

### అఖిలపక్షం జేఏసి ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో

చేర్యాల, ఆగస్టు 18, మనం న్యూస్ః రాజకీయంగా, చారిత్రకంగా, భౌగోళికంగా అన్ని రకాల అర్హతలు కలిగిన చేర్యాల పట్టణాన్ని ప్రభుత్వం రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని అఖిలపక్షం జేఏసి నాయకులు గాంధీ సెంటర్ వద్ద సుమారు రెండు గంటల పాటు భారీ రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా జేఏసి, రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ ఒకప్పుడు తాలూకాగా, నియోజకవర్గ కేంద్రంగా నిలిచిన చేర్యాల పట్టణం రోజురోజుకు అస్తిత్వాన్ని కోల్పోవడంతో పాటు ఈ ప్రాంతాన్ని ముక్కలుచెక్కలుగా చేసి అసెంబ్లీ స్థానం జనామ, ఎంపి స్థానం భువనగరి, డివిజన్ స్థానం గజ్వేల్, ఏసిపి, విద్యుత్ హుస్నాబాద్, జిల్లా సిద్దిపేటలకు విడదీసి చేర్యాల ప్రాంతాన్ని అభివృద్ధి





చెందకుండా పూర్తిగా అడ్డుకున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని గత ఐదు సంవత్సరాల నుండి జేఏసి, అఖిల పక్షం ఆధ్వర్యంలో ఎన్నో ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం చలించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈ ప్రాంత ప్రజల అభీష్టం మేరకు ఎమ్మెల్యే, మంత్రులకు సైతం వినతిపత్రాలు అందించడం జరిగిందని, కానీ రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ఏ ఒక్కరు స్పందించడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని, లేనిపక్షంలో అఖిలపక్షం జేఏసి ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, లేదంటే ప్రజాప్రతినిధులు వారి పదవులకు రాజీనామా చేసి డివిజన్ ఉద్యమంలో కలిసి రావాలని డిమాండ్ చేశారు.



## వరిలో కాండం తొలుచు పురుగు నివారణపై అవగాహన సదస్సు

కొమురవెల్లి, ఆగస్టు 18, మనం న్యూస్ః మండలంలోని మర్రిముచ్చాల గ్రామంలో వరి పంటలో ఉధృతంగా వస్తున్న కాండం తొలుచు పురుగు (మొగి పురుగు) నివారణపై అవగాహన కల్పించారు. వరిలో ఉధృతంగా వస్తున్న కాండం తొలుచు పురుగును బయోలాజికల్ పద్ధతుల ద్వారా అరికట్టవచ్చు. పంట చేలకు ఉపయోగపడే జీవులను ఉపయోగించి పంట పురుగులను అరికట్టడం జరుగుతుంది. అందులో భాగంగా రైతులు వరి పొలంలో ఎంటమో పాథోజెనిక్ నిమోటోడ్స్ ఈపిఎన్ (నీమా పవర్) ఎకరానికి రెండు కిలోలు వాడుకోవాలి. ఈ నీమా పవర్‌ను మట్టిలో కలుపుకొని పొలంలో అక్కడక్కడ పడేటట్లు చల్లుకోవాలి, ఇలా చేయడం వల్ల ఇందులోని నిమాటోడ్స్ కాండం తొలుచు పురుగుపై ఆధారపడి ఆహారాన్ని తీసుకుంటాయి. ఈ నిమాటోడ్స్ కాండం తొలుచు పురుగు పైన టాక్సిన్స్ విడుదల చేయడంతో కాండం తొలుచు పురుగు చనిపోతుంది. ఈ విధంగా నిమాటోడ్స్ పురుగుపై ఆధారపడి పురుగు చంపుతాయి. ఒక ఎకరానికి రెండు కిలోల నీమ్ పవర్ అవసరం అవుతుందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ డివిజన్ ఏడిఏ రాధిక, కొమురవెల్లి మండల వ్యవసాయ అధికారి నరేష్, ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -మహిళల భద్రత మా బాధ్యత
### -అడిషనల్ డిసిపి అడ్మిన్ అందె శ్రీనివాస్‌రావు



సిద్దిపేట రూరల్, ఆగస్టు 18, మనం న్యూస్ః విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అడిషనల్ డిసిపి అడ్మిన్ అందె శ్రీనివాస్‌రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు బాలికల, మహిళల చట్టాలపై, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని ఆయన తెలిపారు. మహిళలకు, బాలికలకు రక్షణగా పోలీస్ వ్యవస్థ ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ చేరాలు, ఎస్ఐ కిరణ్‌రెడ్డి, హెడ్‌మాస్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం




సిద్దిపేట రూరల్, ఆగస్టు 18, మనం న్యూస్ః అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్ప దానమని అలయన్స్ గవర్నర్ సోమ వనజ అన్నారు. శుక్రవారం అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ నిలయం వృద్ధాశ్రమంలో ప్రభుత్వ దవాఖానా డా. అరుణ బృందంచే రక్తదాన ం ఏర్పాటు చేశారు. ఈ శిభిరంలో 13 యూనిట్ల రక్తం సేకరించి ప్రభు త్వా సుపత్రికి అందజేశారు. ఈ సందర్భంగా సోమ వనజ మాట్లాడుతూ అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో రకాల సేవలను అందిస్తున్నామని, మున్ముందు కూడా మరిన్ని సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కమిటీ ఛైర్మన్ ఆత్మారాములు, వైకుంఠం, అంతయ్య, రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.






## పాండిచ్చేరి స్వాతంత్ర్య వేడుకల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

సిద్దిపేట, ఆగస్టు 18, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాండిచ్చేరిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలలో తెలంగాణ సంస్కృతితోపాటు ప్రతిభాపాటవాలు ప్రదర్శించారు. శుక్రవారం విద్యార్థులు తిరిగి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రాగా కళాశాల ప్రిన్సిపల్ డా. ప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాండిచ్చేరి స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్రం తరుపున పది మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ప్రతిభాపాటవాలు ప్రదర్శించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి ప్రథమ బహుమతి రావడం పట్ల వాలంటీర్లను, భుక్యాచక్రవర్తిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. హుస్సేన్, డా. పి. పల్లవి, డా. రాణి, డా. బైరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల పోరాట యోధుడు పాపన్న గౌడ్

### ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి
### కుకునూరుపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

కొండపాక, ఆగస్టు 18, మనం న్యూస్ః బహుజనల పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల సందర్భంగా కుకునూరుపల్లిలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కిలాష్‌పూర్ కోటను కేంద్రంగా చేసుకొని నాటి మొఘల్ రాజుల అరాచకాలపై దండెత్తిన మహావీరుడని కొనియాడారు. ఆయన ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డిసిసిబి బ్యాంకు ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, ఎంపిపి ర్యాగల్ల సుగుణ దుర్గయ్య, వైస్ ఎంపిపి దేవి రవిందర్, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు చింతల సాయిబాబా గౌడ్, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ ఫిస్క అమరేందర్, ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర కోల సద్గుణ రవిందర్, స్థానిక సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్, ఉప సర్పంచ్ బాలా గౌడ్, ఎంపిటిసి భూములు గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు గౌడ సంఘం సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

#### ఆయా గ్రామాల్లో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద జరిగిన కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో దుద్దెడ మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. అదేవిధంగా కొండపాకలో జరిగిన కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ మాధురి, ఉప సర్పంచ్ భాస్కర్, నాయకులు కనకరాములు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బాక అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

## మున్సిపల్ అభివృద్ధికి మరో రూ. 10 కోట్లు మంజూరు

### దుబ్బాక మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి

దుబ్బాక టౌన్, ఆగస్టు 18, మనం న్యూస్‌: దుబ్బాక మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామని, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి అన్నారు. శుక్రవారం రోజున దుబ్బాక మున్సిపల్ కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుబ్బాక మున్సిపల్ అభివృద్ధికి గతంలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రూ. 20 కోట్లు మంజూరు చేశారని, ఆ నిధులతో దుబ్బాకలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. దీనికి అదనంగా మరో రూ. 10 కోట్ల నిధులను నేడు దుబ్బాక మున్సిపల్ అభివృద్ధికి మంజూరు చేశారన్నారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు అసెంబ్లీ మాట్లాడినంత మాత్రాన దుబ్బాకకు నిధులు మంజూరు కాలేవని, మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి కృషితోనే దుబ్బాకకు నిధులు మంజూరయ్యాయన్నారు. దుబ్బాక అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, ఎమ్మెల్యే కల్లబొల్లి మాటలు ఎవరు కూడా నమ్మరన్నారు. మున్సిపల్ అభివృద్ధికి రూ. 10 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలకు దుబ్బాక ప్రజల పక్షాన, పాలకవర్గ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేవుని లలిత, శ్రీజ, ఆస యాదగిరి, బాలకృష్ణ, బత్తుల స్వామి, కనకయ్య, కో ఆప్షన్ మెంబర్ ఆస స్వామి, నాయకులు పల్లె రామస్వామి, మూర్తి శ్రీనివాస్‌రెడ్డి, ఎంగారి రాజిరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# సంతోషిమాత దేవాలయంలో ఘనంగా శ్రావణ శుక్రవారం

### ఆలయానికి ఆవుదూడను అందించిన మురంశెట్టి రాములు



సిద్దిపేట రూరల్, ఆగస్టు 18, మనం న్యూస్‌: శ్రావణ మాసం మొదటి శుక్రవారం పట్టణంలోని సంతోషిమాత దేవాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిటిడి మాజీ బోర్డు మెంబర్ మురంశెట్టి రాములు, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆవు దూడను దేవాలయానికి అప్పగించారు. మొదటి శుక్రవారం కావడంతో ఆడపడుచులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాంకాల నవీన్‌కుమార్ మాట్లాడుతూ సకల దేవతల స్వరూపం గోమాత అని, గోమాతను పూజించడం ద్వారా అంతా శుభం కలుగుతుందన్నారు. గో సంరక్షణ మనందరి బాధ్యత అన్నారు. గోమాతను అందించిన మురంశెట్టి రాములుకు, వారి కుటుంబ సభ్యులకు ఆలయ పాలక మండలి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ కాశీనాథ్, ధర్మకర్తలు సత్యం, ప్రభాకర్, అమర్‌నాథ్, కళ్యాణి, సువర్ణ, అర్చకులు రామకృష్ణ, సాయి, పాండే తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### కన్వీనర్ వి.వి. సుబ్బలక్ష్మి

సిద్దిపేట రూరల్, ఆగస్టు 18, మనం న్యూస్‌: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలో కోర్సుల ప్రవేశానికి మూడవ విడత దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కన్వీనర్ వి.వి. సుబ్బలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాసైన విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా నేటి నుండి 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు వీలైనన్ని ఎక్కువ ఐటి ట్రేడ్‌లలో ఆప్షన్‌లు ఎక్కువ ఇచ్చుకోవాలని సూచించారు.

# షర్మిలను హౌజ్ అరెస్టు చేయడం సరికాదు

### నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మల్లికార్జున్‌రెడ్డి

హుస్నాబాద్,ఆగస్టు 18,(మనం న్యూస్‌): ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు వెళుతున్న వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలను పోలీసులు హౌజ్ అరెస్టు చేయడం సరికాదని వైఎస్సార్ తెలంగాణ పార్టీ నియోజ కవర్గ కో-ఆర్డినేటర్ అయిలేని మల్లికార్జున్‌రెడ్డి ఖండించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం తిగుల్ గ్రామంలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు షర్మిల పర్యటించబోతుంటే పోలీసులు అడ్డుకొని హౌజ్ అరెస్టు చేయడం అన్యాయం అన్నారు. షర్మిలకు వస్తున్న ఆదరణను చూసి ప్రభుత్వం ఓర్వలేకపోతుందన్నారు. బీఆర్ఎస్ సర్కార్ రోజురోజుకూ ప్రజా వ్యతిరేక విధానాలతో పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజల సొమ్మును సంక్షేమ పథకాల రూపంలో అధికార పార్టీ నేతల జేబులు నింపుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.

# బిసి కులగణన చేపట్టకపోవడం సిగ్గుచేటు

### బామ్ సెఫ్ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ కుమార్



తొగుట, ఆగస్టు 18, మనం న్యూస్‌: బీజేపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం బిసిల జనగణన చేపట్టకపోవడం సిగ్గుచేటని బామ్ సెఫ్ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ నాగెల్లి కుమార్ విమర్శించారు. తొగుట మండల కేంద్రంలో శుక్రవారం బామ్ సెఫ్ పదవ మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ దేశంలో పశువుల లెక్కలు తీసే బీజేపి దేశ జనాభా మెజార్టీ ప్రజలైన బిసిల కుల గణన చేపట్టకుండా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందన్నారు. బిసిల జనగణన చేపట్టబోమని స్వాతంత్ర దేశ ప్రధాని సుప్రీం కోర్టులు అఫిడవిట్ వేశారన్నారని, ఈనెల 27న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే బామ్ సెఫ్ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. శంకర్ మాట్లాడుతూ తొగుట మండలంలో నేటి వరకు దళిత బంధు పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభించకపోవడం సరికాదన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దళితుల ఆర్థికాభివృద్ధికి దళితబంధు పథకం ఎంతో దోహదం చేస్తుందని, పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతుకుల వెంకటేశం, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు , యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లు రాజకీయ శక్తిగా ఎదగాలి

### ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్

కొండపాక, ఆగస్టు 18, మనం న్యూస్‌: తెలంగాణ రాష్ట్రంలోని ముదిరాజ్‌లంతా ఏకమై రాజకీయ శక్తిగా ఎదగాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ అన్నారు. శుక్రవారం కొండపాక మండల పరిధిలోని దుద్దెడ పెద్దమ్మ దేవాలయం వద్ద కొట్టాల యాదగిరి ముదిరాజ్ పర్యవేక్షణలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మ ముదిరాజ్, ప్రధాన కారయదర్శి, సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో కొండపాక మండల నూతన ముదిరాజ్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్‌లు రాజకీయ చైతన్యవంతులు కావాలన్నారు. రాష్ట్రంలో ముదిరాజ్‌లు అధిక జనాభా ఉండడమే కాకుండా 50 లక్షల ఓట్లు కలిగి ఉన్నారన్నారు.

-ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

కొండపాక మండల ముదిరాజ్‌ల సంఘం అధ్యక్షుడిగా జిర్ర రాజు, ఉపాధ్యక్షులుగా పిట్ల దర్గయ్య ముదిరాజ్, నీల వెంకటేష్ ముదిరాజ్, చింతల యాదగిరి ముదిరాజ్, నేతి పాండు ముదిరాజ్, చెంది మల్లిఖార్జున్ ముదిరాజ్, అర్జున్‌పట్ల కనకయ్య ముదిరాజ్, ప్రధాన



కార్యదర్శిగా పాత్లార్ల కొండల్ ముదిరాజ్, సహాయ కార్యదర్శులుగా తేలు భాస్కర్ ముదిరాజ్, యామ రాజు ముదిరాజ్, నల్ల యాదగిరి ముదిరాజ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఇందూర్ కళాశాలలో మేరా దేశ్ మేరా మట్టీ



సిద్దిపేట రూరల్, ఆగస్టు 18, మనం న్యూస్‌: విద్యార్థులకు మన దేశ ఔన్నత్యాన్ని తెలిపేందుకు మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. వి.పి. రాజు తెలిపారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామచంద్రం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరైన సినీ నటుడు సుమన్ తల్వార్ గౌడ్

కొమురవెల్లి, ఆగస్టు 18, మనం న్యూస్: మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నటుడు సుమన్ త ల్వార్ గౌడ్ హాజరయ్యారు. పాపన్న జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఉన్నటువంటి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి స్థిరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని, సబ్బండ వర్గాలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అనంతరం కొమురవెల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు మెరుగు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పీడిత ప్రజల బానిసత్వ విముక్తి కోసం నైజాం పాలనలోని రజాకార్ల హింసాత్మక



ఘటనకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసి గుండె ధైర్యంతో ఉక్కు పిడికిలి బిగించి పదునైన మన గౌడ ఆయుధం గీస కత్తి చేతబట్టి రజాకార్లను తరిమికొట్టిన కొదమ సింహం బడుగు బలహీన వర్గాలతో సైన్యాన్ని తయారు చేసిన మన గౌడ్ పాపన్న. ఈ కార్యక్రమంలో బహుజన హక్కుల పోరాట సమితి మోపుదిబ్బ జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం అధికార ప్రతినిధి బత్తిని నరసింహులు గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పచ్చిమడ్ల స్వామి గౌడ్, కొమురవెల్లి మండల గౌడ సంఘం ఉపాధ్యక్షులు తాళ్పల్లి రాజు గౌడ్, కోశాధికారి బుడిగె గురువయ్య గౌడ్, ముత్యం విజయ్‌కుమార్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, బత్తిని పెద్ద నర్సింలు గౌడ్, ముత్యం పరశురాములు గౌడ్, శివలింగ రమేష్ గౌడ్, దొడ్ల బిక్షపతి గౌడ్, ముత్యం కరుణాకర్ గౌడ్, ముత్యం పరశురాములు, కొన్నె నాగరాజు, ముత్యం నర్సింలు గౌడ్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**–నంగునూరులో...** రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగీర్దార్‌ల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పిఎసిఎస్ ఛైర్మన్ కోల రమేష్ గౌడ్, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ కోల మహేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నంగునూరులో గ్రామ గౌడ సొసైటీ అధ్యక్షులు రాజు గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత, బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన గొప్ప వీరుడని కొనియాడారు.అనంతరం నంగునూరు గ్రామ గౌడ సొసైటీ నూతన కమిటీ సభ్యులను కోల రమేష్ గౌడ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నంగునూరు గ్రామ సొసైటీ ఉపాధ్యక్షులు పురుషోత్తం గౌడ్, మల్లేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి కోల యాదగిరి గౌడ్, గౌడ సంఘం నాయకులు కోల రామచంద్రం గౌడ్, జాకీర్ ఎల్లా గౌడ్, కోల శ్రీధర్ గౌడ్, కోల గణేష్ గౌడ్, పురుషోత్తం గౌడ్, వేణు గౌడ్, బూరుగు నర్సింలు గౌడ్, బూరుగు శ్రీనివాస్ గౌడ్, కోల భాస్కర్ గౌడ్, ముష్మీమీర్ పరశురాములు గౌడ్, సిల్వేరి కృష్ణ గౌడ్, కోల సాయిరాం గౌడ్, రంగు శ్రీనివా గౌడ్, కాచగోని రాములు గౌడ్, కోల ఎల్లా గౌడ్, తాళ్లపల్లి సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**–తొగుటలో....** తెలంగాణ తొలి బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను బహుజన సంఘాల ఆధ్వర్యంలో తొగుట మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ జిల్లా తూంకుంట 11వ వార్డు కౌన్సలర్ పచ్చిమడ్ల నర్సింగ్ గౌడ్ మాటాల్డుతూ తెలంగాణ గడ్డమీద మూడువందల సంవత్సరాల క్రితమే మొఘల్ సామ్రాజ్యానికి వయతిరేకంగా పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని, తెలంగాణ పుడమిలోనే తిరుగుబాటుతత్వాన్ని భూస్వాములకు



రుచి చూపించిన వీరుడు అని కొనియాడారు. 300 సంవత్సరాల కంటే ముందే బహుజన రాజ్యం కోసం గోల్కొండ కోటను అధిరోహించి గోల్కొండ సింహాసనాన్ని వశపరుచుకున్న బడుగు, బలహీన వర్గాల నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గుర్తు చేశారు. నేటి యువతకు సర్వాయి పాపన్న గౌడ్ ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయాలను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గౌడ్, ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్, బండారు రమేష్ గౌడ్, అఖిల్ గౌడ్, రమేష్, అనిల్, అరుణ్, మరుపల్లి మల్లేశం గౌడ్, మరుపల్లి సురేష్ గౌడ్, రాకేష్ గౌడ్, మరుపల్లి సాయికుమార్ గౌడ్, మరుపల్లి రమేష్ గౌడ్, రాజశేఖర్, కంచర్ల అక్షయ్ గౌడ్ పాల్గొన్నారు.

**–సిద్దిపేట అర్బన్‌లో...** తొలి తెలంగాణ వీరుడు, బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిద్దామని గౌడ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు మరుపల్లి స్వామి గౌడ్, గౌరవ అధ్యక్షులు రంగధాంపల్లి శ్రీనులు అన్నారు. సర్వాయిపాపన్న గౌడ్ 373వ జయంతి సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ గౌడ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎన్సాన్‌పల్లి రోడ్డు చౌరస్తాలో గల



పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో 300 ఏళ్ల క్రితమే బహుజనులందరినీ ఏకం చేసి గోల్కొండ రాజ్యాన్ని స్థాపించిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. పీడి, అణగారిన వర్గాల ప్రజలను అక్కున చేర్చుకొని మొఘలాయిలపై తిరుగుబాటు చేసిన మహోన్నత వ్యక్తి, యుద్ధ వీరుడు అని కొనియాడారు. బహుజనులంతా పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జె. నరేష్ గౌడ్, సాయి గౌడ్, ఆర్గనైజర్ బి. శ్రీనివాస్ గౌడ్, దూలం స్వామి గౌడ్, నాయకులు రాము గౌడ్, బాలకిషన్ గౌడ్, రజనీకర్ గౌడ్, రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**–పాపన్నపేటలో...** బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలు పాపన్నపేట మండల వ్యాప్తంగా శుక్రవారం గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన పాపన్నపేటతోపాటు మల్లంపేట, కుర్తివాడ, యూసుఫ్‌పేట, అబ్లాపూర్, కొడపాక సహా మండల వ్యాప్తంగా గౌడ సంఘం సోదరులు సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గౌడ సోదరులు మల్లంపేటలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీగా మెదక్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వద్ద ఉన్న సర్వాయి పాపన్న విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు బహజనుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.

**–దౌల్తాబాద్‌లో...** దౌల్తాబాద్ మండలం మహ్మద్ షాపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం యువతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఔరంగజేబుకు తెలంగాణ దెబ్బరుచి చూపించి కొన్ని నెలల పాటు గోల్కొండ కోటను ఏలిన మహా యోధుడు, చక్రవర్తి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్‌షాపూర్ సర్పంచ్ స్వప్న పూర్ణయ్య, రామస్వామి గౌడ్, భాస్కర్ గౌడ్, దౌల్తాబాద్ రమేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

**–మిరుదొడ్డిలో....** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మిరుదొడ్డి, అక్బర్‌పేట భూంపల్లి మండలాల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మిరుదొడ్డి మండలంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మొఘల్ సామ్రాజ్యవాదులతో ఆయన చేసిన యుద్ధం, బహుజనుల సామ్రాజ్య స్థాపన కోసం సర్వాయి పాపన్న చేసిన పోరాటాలను వారు గుర్తు చేశారు. అదేవిధంగా అక్బర్‌పేట భూంపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్య విప్లవ మలిదశలో దండెత్తిన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. గెరెల్లా సైన్యంతో మొఘల్ సామ్రాజ్యంపై దండెత్తి వరంగల్ కోటను, గోల్కొండ కోటను జయించారన్నారు.



జమీందారులు, జాగీర్దార్‌లు, పెత్తందారులతో పోరాడి వారికి ఎదురునిలిచిన పోరాట యోధుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య యూత్ అధ్యక్షులు ఎల్లగౌని అజయ్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య, నేరెళ్ల శ్రీకాంత్, నేరెళ్ల వెంకట్, రాజు, శేఖర్, నరేష్, ప్రశాంత్, నవీన్, అంజి, మహేష్, శేఖర్, వినయ్, బిఆర్ఎస్‌వి దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ పాపని సురేష్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ బోయ శ్రీనివాస్, భూంపల్లి గౌడ సంఘం అధ్యక్షులు పాపని యాదగిరి గౌడ్, ఎంపిటిసి ఉల్లెంగల నరేష్, అబ్బుల బాలా గౌడ్, పాపని స్వామి గౌడ్, తాళ్ల అంజా గౌడ్, దోమకొండ నర్సింలు గౌడ్, పాపని సత్యనారాయణ, బోయిని స్వామి, అతికం లింగం, పాపని వినయ్‌కుమార్ గౌడ్, వడ్ల ప్రభాకర్, అయి తం శ్రీనివాస్, నందాల కిషన్, కడవేర్గు కృష్ణమూర్తి, నగేష్, సతీష్ పాల్గొన్నారు.

















## ప్రభుత్వ ఖజానా ఖాళీ..

# అందుకే మద్యం టెండర్లు

- బీఆర్ఎస్, కాంగ్రెస్ కుటుంబ పాలన మనకొద్దు
- దళితబంధును బీఆర్ఎస్ బంధులా మార్చారు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి
- సామాన్యులకు అందని డబుల్ బెడ్‌రూమ్‌లు
: కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి
- కమిషన్‌ల కోసమే సంక్షేమ పథకాలు
: జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి







హుస్నాబాద్,ఆగస్టు 18,(మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వ ఖజానా ఖాళీ అయ్యింది కాబట్టే ముందస్తుగా మద్యం టెండర్లకు శ్రీకారం చుట్టారంటూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి విమర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ నాయకులు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకో కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాం చక్రవర్తి, కొమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డిలు హాజరైనారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా బీజేపీ నాయకులు రోడ్డు పై బైఠాయించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలంటూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కేసీఆర్ అవినీతి పై పోరాటాలను జనం కోరుకుంటున్నారని వారు చెప్పారు. తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చడం బీజేపీతోనే సాధ్యమవు తుందన్నారు. తెలంగాణ ఇండ్లు రావాలంటే కేసీఆర్ గద్దె దిగాల్సిందేనని వారు పేర్కొన్నారు. డబుల్ బెడ్‌రూమ్‌లు సామాన్యులకు అందని ద్రాక్షగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేసారు. దళితబంధును బీఆర్ఎస్ బంధులా మార్చారని వారు విమర్శించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను ఆరు లక్షల కోట్ల అప్పుల ఊబిలో నెట్టారన్నారు. ఖజానాలో డబ్బుల్లేక గడువు ముగియక ముందే వైన్సులకు టెండర్లు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటైన మొదటి రోజే కేసీఆర్ మోసం మొదలైందని, దళితుడిని సీఎం చేస్తానని చెప్పి తానే గద్దెనెక్కారని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వం యొక్క వైఫల్యాలు, దళితబంధు, డబుల్ బెడ్‌రూమ్, బిసి బంధు, గృహలక్ష్మి పథకాలకు ప్రభుత్వ యంత్రాంగం, స్థానిక బీఆర్ఎస్ నాయకులందరికి కమిషన్లు ఇస్తేనే లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని వారు విమర్శించారు. గత తొమ్మిదేండ్లలో చేయని బీఆర్ఎస్ ఇప్పుడు కేవలం మూడు నెలల్లో చేయడానికి ముందుకు వస్తుందంటే కేవలం ప్రజలను మళ్ళీ మోసం చేయడానికే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖజనాలో ఒక్క పైసా లేదని ప్రజలందరికి తెలుసు అన్నారు. ప్రభుత్వ భూములను వేలం వేసుకుంటు ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారంటూ వారు మండిపడ్డారు. ప్రజలందరికి ఆశ చూపి ఓట్లు దండుకుందామనుకుంటుంది కానీ ప్రజలు ఆ ఓటుతోనే బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెబుతారంటూ వారు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ అధికారులు కమిషన్లు తీసుకొని బిసిబంధు, దళితబంధు ఇస్తున్నారని వెంటనే స్థానిక ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ స్పందించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేసారు. సంక్షేమ పథకాలకు కమిషన్లు బంద్ చేపిస్తారా లేదంటే దొరికిన బీఆర్ఎస్ నాయకులను తరిమికొట్టమంటరా అంటూ వారు ప్రశ్నించారు. గరీబోళ్ల దగ్గర కమిషన్లు అడిగేందుకు సిగ్గు ఉందా అంటూ వారు మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులకు కమిషన్‌లు ఇస్తేనే పథకాలు అమలు చేస్తామంటున్నారని, ప్రతి ఊరిలో తిరిగినపుడు ప్రజలు మా దృష్టికి తీసుకు వస్తున్నారని వారు తెలిపారు. అంతకు ముందు బీజేపీ నాయకులు ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుంటే పోలీసులు అడ్డుకునేందుకు యత్నం చేసారు. కానీ అప్పటికే దిష్టిబొమ్మకు బీజేపీ నాయకులు నిప్పు పెట్టడంతో పోలీసులు ఏమి చేయలేకపోయారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జాయింట్ కన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, కౌన్సిలర్‌లు దొడ్డి శ్రీనివాస్, ఆయా మండలాల అధ్యక్షులు చిరంజీవి, ఖమ్మం వెంకటేశం, విద్యాసాగర్‌రెడ్డి, గొల్లపల్లి వీరాచారి, ఆయా మండలాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

---

## ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న

### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 18, మనం న్యూస్: తెలంగాణ బహుజనుల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న ఒక ప్రతీక అని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ, సామాజిక సమానత్వం కోసం సర్దార్ పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలుస్తుందన్నారు. ఇంత కీర్తి పొందిన ఆయన గొప్పతనాన్ని స్మరించుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి మురళి, కలెక్టర్ ఏఓ అబ్దుల్ రెహమాన్, బిసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# చెత్త ఏరడం ఒక ఎలక్షన్ స్టంట్

-పట్టణంలోని ఫ్లెక్సీలు మున్సిపల్ అధికారులకు కనిపించడం లేదా

-ఫ్లెక్సీలతో క్యాన్సర్ వచ్చే అవకాశం

-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్

సిద్దిపేట, ఆగస్టు 18, మనం న్యూస్ ప్రతినిధి: ప్రజలను మభ్యపెట్టడానికే మున్సిపల్ ఛైర్మన్, అధికారులు చెత్తను ఏరివేయుట అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతపైన శ్రద్ధ ఉంటే కేవలం చెత్త ఏరివేయడమే కాదని, పట్టణంలో ఎలాంటి సూచిక బోర్డులు కనిపించకుండా అధికార పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే వాటిని తొలగించకపోవడం విడ్డూరమ న్నారు. చెత్తను ప్రతి రోజు ఉదయం వా ర్డులలో తిరుగుతూ చెత్తను వేరు చేయుట అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మున్సి పాలిటీకి ఆ వార్డులలో ఫ్లెక్సీలు కనిపించ డం లేదా అని ప్రశ్నించారు. గతంలో ఎక్క డా కూడా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయవద్దని బ్యాన్ చేసిన మున్సిపల్ అధికారులు ఇప్పుడు ఫ్లెక్సీలను తొలగించకపోవడం ఎంత వరకు సబబు అన్నారు. ప్రతి రోజు జన్మదిన శుభాకాంక్షలతో ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే మున్సిపల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మంత్రి హరీష్‌రావు స్వయంగా ప్లాస్టిక్ వాడొద్దని, వాడితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన కల్పిస్తుంటే ప్లాస్టిక్ ఉన్న ఫ్లెక్సీ లను ఇష్టాను సారంగా ఏర్పాటు చేస్తున్నారని, ఇవన్నీ అధికారులకు, నాయ కులకు కనిపించడం లేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ ఛైర్మన్ మంజుల స్పందించి ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన వారికి జరిమానాలు విధించి వెంటనే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. తొలగించని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ కార్యదర్శి గ్యాదరి మధు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



### ఉచిత మెగా వైద్య శిబిరాన్ని

# సద్వినియోగపరుచుకోవాలి

### ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు గవ్వ వంశీధర్‌రెడ్డి



కోహెడ,ఆగస్టు 18,(మనం న్యూస్)ః గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 20 న (రేపు) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు గవ్వ వంశీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గవ్వ కమలమ్మ మెగా వైద్యశిబిరం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఆనంతరం మీడియాతో మాట్లాడుతూ పేదవారికి మెరుగైన ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వైద్య శిభిరంలో గుండె సంబంధిత, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, పిడియాట్రిషన్ వైద్యులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరుగుతుందన్నారు. కావున కోహెడ మండల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గొట్లమిట్ట ఉపసర్పంచ్ కంకణాల నరసింహారెడ్డి, నాయకులు శేఖర్, కోనవేని బాలకృష్ణ, సంతోష్, తదితరులున్నారు.

## పేదలకు న్యాయం జరిగేదెప్పుడు: ఈర్ల వెంకటేష్



అమీన్‌పూర్, ఆగస్టు 18, మనం న్యూస్ ప్రతినిధిః అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడలో స్థలాలు కోల్పోయిన ఆరుగురు బాధితులకు న్యాయం చేయాలని హైకోర్టులో కేసు వేస్తే స్థలం చూపిస్తానని కేసు విరమించుకోవాలని ఎంపిపి, సర్పంచ్ చెప్పడంతో ఉపసంహరించుకున్నామని బాధితులు వాపోయారు. సర్వే నెం. 12 ఇందిరమ్మ కాలనీ వద్ద 840 గజాల స్థలాన్ని రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శి చూపించడంతో నిర్మాణ పనులు మొదలు పెట్టిన రెండు నెలలకు అనే అధికారులు వచ్చి సర్పంచ్ ఫిర్యాదు మేరకు కూల్చివేతలు చేపట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. ఖర్చు చేసిన డబ్బులు వృథా అవడంతోపాటు స్థలం కూడా ఇవ్వకుండా ఎంపిపి, సర్పంచ్ అధికారులు మా జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ప్లాట్లు అర్హులకు ఇచ్చామన్నారు కదా, ఎక్కడిచ్చారు, ఎవరికిచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. బాధితుల పక్షాన ఈర్ల వెంకటేశ్ మాట్లాడుతూ ఎంపిపి, సర్పంచ్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పేదల బతుకులతో చెలగాటం ఆడుతున్నారని, వీరికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## అంతర్గత రహదారుల నిర్మాణానికి కృషి

### పనులు పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



పటాన్‌చెరు, ఆగస్టు 18, మనం న్యూస్ః పటాన్‌చెరు మండలం ఇంద్రేశం చౌరస్తా నుండి బచ్చుగూడెం, చిట్కుల్ మీదుగా ఇస్నాపూర్ జాతీయ రహదారి వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా రూ. 4.61 కోట్లతో బిటి రోడ్డు రెన్యువల్ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పనులు ప్రారంభించారు. అంనతరం ఇస్నాపూర్ చౌరస్తా నుండి నందిగామ, క్యాసారం గ్రామం వరకు ఎన్ఆర్‌డిపి ద్వారా రూ.6.58 కోట్లతో నిర్మించిన రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలో గత తొమ్మిదేళ్ల కాలంలో 20కి పైగాబ్రిడ్జిలు నిర్మించడంతోపాటు గ్రామాల మధ్య అంతర్గత రహదారులు నిర్మించడం జరిగిందన్నారు. దీంతో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుష్మశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఈఈ జగదీశ్వర్, ఎంపిడిఓ బన్సీలాల్, మాజీ ఎంపిపి శ్రీశైలం యాదవ్, నందిగామ సర్పంచ్ ఉమాపతి గోపాల్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మానికి ప్రతీక రామచంద్రుడు

### -మంగంపేటలో రాములోరి భజన

### -దేవస్థానం కమిటీ ఛైర్మన్ గణేష్ ముదిరాజ్

జిన్నారం, ఆగస్టు 18, మనం న్యూస్ః జిన్నారం మండలం మంగంపేట గ్రామంలో గురువారం రాత్రి 9 గంటలకు శ్రావణ మాసం సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో రాములోరి భజన నిర్వహించారు. దేవస్థాన కమిటీ ఛైర్మన్ గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తండ్రి మాటను జవదాటని తనయుడిగా, సోదరులను అభిమానించిన అన్నగా, భార్య దూరమైనా నిరంతరం ఆమె కోసం పరితపించే భర్తగా, ప్రజల సంక్షేమం కోసమే వారి మాటకు విలువనిచ్చిన రాజుగా ఎక్కడా ధర్మం తప్పకుండా మనిషి అనే వాడు ఇలా జీవించాలని చూపించినవాడు శ్రీరాముడు అన్నారు. ధర్మానికి ప్రతీక శ్రీరామచంద్రుడు అని, శ్రీరాముడితోపాటు సీతాదేవి, లక్ష్మణుడు, హనుమంతుడు కూడా పలు ధర్మాలకు ప్రతీకలన్నారు. అలాగే మంగంపేట గ్రామంలో చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కడా లేని విధంగా శ్రీరాముల వారి కళ్యాణం, శ్రావణమాస భజన కార్యక్రమాలు, అన్నదానం దైవభక్తితో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి, రాములు, ఆర్. శ్రీనివాస్, శివకుమార్, బాలరాజు, కత్తుల సుజాత, ఆంజనేయులు, రాజు, రాములు, సత్యానారాయణ, రాజు, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### పురుగుల మందు తాగి

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



దుబ్బాక, ఆగస్టు 18, మనం న్యూస్ః కొడుకుల వైద్యానికై చేసిన అప్పులు తీర్చలేక మద్యంలో గుర్తు తెలియని పురుగుల మందు కలుపుకొని తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం దుబ్బాక మండలం తిమ్మాపూర్‌లో చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాపూర్‌కు చెందిన మహ్మద్ ఇలియాస్ తన కుటుంబంతో కలిసి బొప్పాపూర్‌లో జూనియర్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అయతే తన ఇద్దరు కుమారులకు నరాల బలహీనత ఉండడంతో వారికి చికిత్స నిమిత్తం అప్పులు చేసి వైద్యం చేయించినా ఫలితం లేకపోవడంతో ఇద్దరు కుమారులు మృతి చెందారు. దీంతో ఇలియాస్ మద్యానికి బానిసై జీవితం మీద విరక్తితో గత నెల 23న మద్యంలో గుర్తు తెలియని పురుగుల మందు కలుపుకొని చనిపోతున్నట్లు తన బంధువు షాదుల్‌కు ఫోన్‌లో సమాచారం ఇచ్చాడు. వెంటనే తన బామ్మర్ది ఇంట్లో కిరాయి ఉంటున్న నజీర్ అహ్మద్‌కు ఫోన్ చేసి విషయం తెలపగా నజీర్ వెంటనే ఇలియాస్‌ను తిమ్మాపూర్ ప్రభుత్వాసుపత్రి నుండి సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించగా 20 రోజులుగా చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందాడు. మృతుడి బాబాయ్ నసీరొద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి



హుస్నాబాద్,ఆగస్టు 18,(మనం న్యూస్)ః కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి వేడుకలను పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అల్ప సంఖ్యాకులైన బహుజనులందరినీ ఏకం చేసి రాజ్యపరిపాలన చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. మరో సారి బహుజన స్థాపనకు బహుజనులందరూ ఏకం కావాలని వారు పిలుపునిచ్చారు. నేటి యువత సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, కల్లు గీత కార్మిక నాయకులు పచ్చిమట్ల రవీందర్, వరప్రసాద్, గౌడ కులస్తులు, తదితరులున్నారు.

## హుస్నాబాద్ మున్సిపాలిటికి రూ.25 కోట్లు మంజూరీ

### బీఆర్ఎస్ నాయకుల పాలాభిషేకం



హుస్నాబాద్,ఆగస్టు 18,(మనం న్యూస్)ః హుస్నాబాద్ మున్సిపాలిటీకి రూ.25 కోట్లు నిధులు మంజూరీ చేసిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ల చిత్రపటాలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా హుస్నాబాద్ పట్టణ అభివృద్ధికి ఇప్పటి వరకు రూ.60 కోట్లు నిధులను తీసుకువచ్చారని వారు కొనియాడారు. ప్రస్తుతం ఇచ్చిన రూ.25 కోట్లతో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అభివృద్ధి కోసం మరిన్ని నిధులను తీసుకురావడానికి ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, కౌన్సిలర్‌లు నళినిదేవి, భాగ్యరెడ్డి, నాయకులు ఆకుల వెంకట్, బండి పుష్ప, బత్తుల రవి, ఆనంద్, ఆయూబ్, వాల నవీన్, బొల్లి శ్రీను, బొలిశెట్టి సుధాకర్, పూదరి రవి, గొనేల మధుకర్, లక్ష్మణ్, తదితరులున్నారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

### సర్పంచ్ అప్పవారు శ్రీనివాస్



దౌల్తాబాద్, ఆగస్టు 18, మనం న్యూస్ః సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని సర్పంచ్ అప్పవారు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులు కె. భవానికి రూ. 15, 500, ఖాజా పాషాకు రూ. 12, 500లు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

# నమ్మి ఓటేస్తే నట్టేట ముంచుతున్నారు

### -దళితబంధును తప్పనిసరిగా ఇవ్వాల్సిందే

### -రోడ్డెక్కిన దళితులు

గజ్వేల్, ఆగస్టు 18, మనం న్యూస్ః నమ్మి ఓటేస్తే తొమ్మిది సంవత్సరాలుగా ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని మార్కుక్ మండలం యూసుఫ్ ఖాన్‌పల్లి, గంగపురం దళితులు ఆరోపించారు. సీఎం సొంత నియోజకవర్గమైన గజ్వేల్‌లో దళితబంధు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కోసం ప్రజలు రోడ్డెక్కి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్‌కు కూతవేటు దూరంలోని యూసుఫ్‌ఖాన్‌పల్లి, గంగపురం దళితులు సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా ధర్నా చేశారు. అక్కడికి చేరుకున్న బీజేపి నాయకులు కప్పర ప్రసాద్‌రావు,





గురువారెడ్డిలు బాధితులకు మద్ధతు తెలిపారు. ఎర్రవల్లి నర్సన్నపేట ఓట్లేస్తే సీఎం గెలిచారా, డబుల్ బెడ్‌రూమ్‌లు, దళితబంధు వారికే ఇస్తున్నారంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఓట్లు వేస్తేనే గెలిచిన కేసీఆర్ అందరి కోసం ఎందుకు ఆలోచించడం లేదని, ఇదే రోడ్డున వెళ్లే ఆయనకు తమ బతుకులు తెలియడం లేదా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ప్రజలను శాంతింపజేసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ ధర్నాకు మద్ధతు పలికిన బీజేపి నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దళితులను మోసం చేయడం తప్ప చేసిందేమీ లేదంటూ, దళిత బంధుతో దళితుల్లో చిచ్చుపెట్టి ఐక్యతను దెబ్బతీస్తున్నారన్నారు. దళితులు బిసిలు ప్రజలంతా ఐక్యంగా ఉండి కేసీఆర్ గద్దె దించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపి నేతలు కుడిక్యాల రాములు, నలగామ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## గజ్వేల్ చేరిన విత్తన రథం

### నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దు

### గజ్వేల్ వ్యవసాయ అధికారి నాగరాజు



గజ్వేల్, ఆగస్టు 18, మనం న్యూస్ః తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ తయారు చేసిన నాణ్యమైన విత్తనాలను విత్తి రైతులు అధిక దిగుబడులు పొందాలని గజ్వేల్ ఏఓ నాగరాజు పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణానికి తెలంగాణ విత్తన రథం చేరుకున్న సందర్భంగా తెలంగాణ ఆగ్రోస్ ముందు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ లక్ష్యంగా పని చేస్తుందన్నారు. దీనిలో భాగంగా తెలంగాణ ఆగ్రోస్ కేంద్రాల్లో శుద్ధి చేసిన నాణ్యమైన విత్తనాలు రైతులు వినియోగించాలని సూచించారు. అనంతరం సంస్థ రీజనల్ మేనేజర్ కోటిలింగం మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా తెలంగాణ ఆగ్రోస్ సంస్థకు సరఫరా చేసిన విత్తనాలను వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ఫర్టిలైజర్ అండ్ కంపెనీ ప్రొప్రైటర్ రాజిరెడ్డి, తెలంగాణ ఆగ్రోస్ ప్రొప్రైటర్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### మండల యాదవ సంఘం అధ్యక్షులు ఐలేష్ యాదవ్



ములుగు, ఆగస్టు 18, మనం న్యూస్ః ములుగు మండలం బహిలింపూర్ గ్రామానికి చెందిన దయ్యం పోచయ్య కూతురు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ములుగు మండల యాదవ సంఘం అధ్యక్షులు ఐలేష్ యాదవ్ వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌గ్రామ అధ్యక్షులు గువ్వ కుమార్, వార్డు సభ్యులు మల్లేష్, బబ్బూరి రాజు గౌడ్, సిద్ధు గౌడ్, కిరణ యాదవ్, కొమురయ్య యాదవ్, ఐలయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 20వ తేదీన ప్రజాయుద్ధనౌక గద్దరన్న సంస్మరణ సభ



గజ్వేల్, ఆగస్టు 18, మనం న్యూస్ః ప్రజాయుద్ధనౌక గద్దరన్న సంస్మరణ సభ గజ్వేల్‌లో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన టిపిటిఎఫ్ కార్యాలయంలో ఉదయం నిర్వహిస్తున్నట్లు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు మైస రాములు మాలమహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు చిప్పల యాదగిరి, దళిత ఎంపిటిసి బండారు దేవేందర్‌తోపాటు తదితరులు పేర్కొన్నారు. పాటకు ప్రాణం పోసి ప్రపంచ దేశాలకు పాటను పరిచయం చేసిన పాటల ఊటచెరువు ప్రజాయుద్ధనౌక గద్దరన్న సంస్మరణను జయప్రదం చేయాలన్నారు. కావున సామాజికవేత్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై గద్దర్ సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరారు.



## అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి సుధాకర్‌కు సన్మానం

జగదేవ్‌పూర్, ఆగస్టు 18, మనం న్యూస్ః అఖిల భారత యాదవ మహాసభ సిద్దిపేట జిల్లా కార్యదర్శి రాజమైనస ఉధాకర్ యాదవ్‌ను శుక్రవారం మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మండల బీజేవైయం కార్యదర్శి బిమారి గణేష్ ముదిరాజ్‌లు స్థానిక శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాల యం వద్ద శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం నాయకులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని, బాధ్యతను వమ్ము చేయకుండా సక్రమంగా బాధ్యత నిర్వహిస్తానన్నారు. మారుతున్న కాలానుగుణంగా యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని, ముఖ్యంగా రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రతన్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్ఓగా బాధ్యతలు చేపట్టిన శ్రవణ్‌కుమార్



జగదేవ్‌పూర్, ఆగస్టు 18, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ ఎంఆర్ఓగా శ్రావణ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానికంగా ఉన్న తహసీల్దార్‌ల బదిలీల్లో భాగంగా ఆయన ఉత్తర్వుల మేరకు జగదేవ్‌పూర్‌కు రాగా, ఇక్కడ విధులు నిర్వహించిన తహసీల్దార్ రఘువీరారెడ్డి బదిలీ అయ్యారు.




## అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించాలి

### రాజీవ్ రహదారిపై బీజేపి నాయకుల రాస్తారోకో

ములుగు, ఆగస్టు 18, మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన హామీల ప్రకారం అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితబంధు, బిసి బంధు, గృహలక్ష్మి పథకాలకు ఎంపిక చేసి వారిని ఆదుకోవాలని బీజేపి మండల అధ్యక్షులు పల్లె రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున రాజీవ్ రహదారిపై ప్రభుత్వం హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భఃగా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వెంకటరమణ, పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్, గజ్వేల్ కో కన్వీనర్ బండారు మహేష్‌లతో కలిసి రమేష్ యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఆ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అమలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజమైన అర్హులను కాదని, కేవలం బిఆర్ఎస్ అనుయాయులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందిస్తూ ప్రభుత్వం వివక్ష చూపుతుందని ఆరోపించారు. ఇప్పుడు గృహలక్ష్మి పేరుతో సీఎం కేసీఆర్ మరో మోసానికి తెరలేపారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల అధ్యక్షులు శశిధర్‌రెడ్డి, వర్గల్ అధ్యక్షులు శ్రీరాం శ్రీకాంత్, గజ్వేల్ సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద్, యువమోర్చ కార్యదర్శి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకలు

సంగారెడ్డి, ఆగస్టు 18, మనం న్యూస్ః సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకల సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి ప్రభుత్వ అతిథి గృహంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంగారెడ్డి ప్రభుత్వ అతిథి గృహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్‌తోపాటు కలిసి వారు మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం కోసం పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. దొరల అరాచకాలను, మొగులాయిల దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. తెలంగాణ పౌరుషానికి ప్రతీక అని, తెలంగాణ మొదటి రాజు సర్వాయి పాపన్న అన్నారు. గౌడ కులస్తుల కోరిక మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు, భవన నిర్మాణానికి ఒక ఎకర స్థలం ఇవ్వడం జరిగిందని, త్వరలో మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ప్రొసీడింగ్ ఇవ్వబడుతుందన్నారు. గీత కార్మికులు ప్రమాదవశాత్తు మరణిసేత రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ నగేష్, బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్, సిడిసి ఛైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, సిడిసి మాజీ ఛైర్మన్ విజేందర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బొంగుల విజయలక్ష్మి, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నక్క నాగరాజు గౌడ్, కల్లుగీత కార్మికుల సంఘం అధ్యక్షులు ఆశన్న గౌడ్, ఏఎంసి ఛైర్మన్ ప్రభు గౌడ్, మాజీ జెడ్పిటిసి మనోహర్ గౌడ్, రాములు గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

**-ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో**

ముదిరాజ్ సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. ఈస ందర్భంగా జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బహుజన సమాజానికి హక్కుల సాధనలో ఎంతో కృషి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాయకులు కొత్లాపూర్ శ్రీనివాస్, పిట్టల రమేష్, సుధాకర్‌లు పాల్గొన్నారు.

**-అమీన్‌పూర్‌లో...** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జంయతిని గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందారం నర్సింహా గౌడ్ మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన వ్యక్తి సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం పోరాటాలు చేసిన మహనీయుల జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వీరేశం గౌడ్, సత్యనారాయణ



గౌడ్, లింగం గౌడ్, రాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, యాదగిరి గౌడ్, మురళి గౌడ్, యువ నాయకులు భరత్ గౌడ్, సందీప్ గౌడ్, రాకేష్ గౌడ్, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.








## నిరుద్యోగులకు బేషరతుగా నిరుద్యోగ భృతి అందించాలి

**-గిరిజనబంధును వెంటనే అమలు చేయాలి**

**-బీజేపి రాష్ట్ర నాయకులు నందీశ్వర్ గౌడ్**



పటాన్‌చెరు, ఆగస్టు 18, మనం న్యూస్ః బీజేపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పటాన్‌చెరు నియోజకవర్గ బీజేపి ఆధ్వర్యంలో బీజేపి రాష్ట్ర నాయకులు నందీశ్వర్ గౌడ్ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రకటించడం తప్ప అమలు చేయడం లేదని, సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలమయ్యారన్నారు. అర్హులైన పేదలందరికీ డబుల్ ఇండ్లు, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి భేషరతుగా అందించాలని, దళితబంధు, దళితులకు మూడెకరాల భూమిని ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని వారు ప్రశ్నించారు. అదేవిధంగా గిరిజనబంధు హామీ ఇచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఎంతమంది లబ్ధిదారులకు గిరిజన బంధు అందించారో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజా క్షేత్రంలో ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్లు ఆడెల్లి రవిందర్, గోదావరి అంజిరెడ్డి, ఎడ్ల రమేష్, జిల్లా నాయకులు నియోజకవర్గ బీజేపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధులతో గ్రామాల అభివృద్ధి

**-ఆదర్శ గ్రామంగా మారుతున్న నూతన గ్రామపంచాయతీ జంగంపేట**

**-పరిశ్రమల యాజమాన్యాలతో పలు దఫాలుగా సంప్రదింపులు**

**-ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, జెడ్పిటిసి ప్రభాకర్, ఎంపిటిసి వెంకటేశం గౌడ్ ప్రత్యేక చొరవ**

జిన్నారం, ఆగస్టు 18, మనం న్యూస్ః సిఎస్ఆర్ నిధులతో గ్రామాల అభివృద్ధి చేయడానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, జెడ్పిటిసి ప్రభాకర్, ఎంపిటిసి వెంకటేశం గౌడ్‌లు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని జంగంపేట గ్రామ సర్పంచ్, పాలకవర్గం సభ్యులు పేర్కొన్నారు. నూతనంగా ఏర్పడిన జిన్నారం మండలంలోని జంగంపేట గ్రామపంచాయతీ భవనాన్ని రూ. 45 లక్షలతో సర్వ హంగులతో నిర్మించారు. అతి తక్కువ సమయంలో నిర్మించిన ఈ భవనాన్ని ఈనెల 22న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నాయని, ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి హెటిరో డ్రగ్స్ యజమాన్యంతో సంప్రదింపులు జరిపి నిధులు సమకూర్చారన్నారు. తమ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, జెడ్పిటిసి ప్రభాకర్, ఎంపిటిసి వెంకటేశం గౌడ్‌కు ఎల్లప్పుడూ






రుణపడి ఉంటామని, వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నారు జంగంపేట పాలకవర్గ సభ్యులు. ఒకప్పుడు నిర్లక్ష్యానికి చిరునామాగా ఉన్న గ్రామాలు ఇప్పుడు ఆదర్శ గ్రామాలుగా నిలుస్తున్నాయన్నారు. పంచాయతీ భవనం నిర్మాణంతో తమ గ్రామానికి నూతన శోభ సంతరించుకుందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జోగు వెంకటయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, వార్డు సభ్యులు శంకరప్ప, నర్సారెడ్డి, మ ల్లారెడ్డి, దుర్గేష్ యాదవ్, నర్సింలు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.